# 49

# దేవుడు జ్ఞాపకం చేసికొనినప్పుడు

## (15:1, 6, 7; 16:1-9, 19)

ప్రకటన 16 మనం చదువుతూ ఉండగా, “దేవుని పగతీర్చుకొనే కథలన్నిటిలోనుండి భయానకమైనవాటినన్నిటిని ఏకముగా సమకూర్చి అవిశ్వాసుల ప్రపంచం మీద చివరి భయంకరమైన విపత్తు ప్రళయంగా” యోహాను విసరినట్టు కన్పిస్తుంది.[1] ముంచివేయబడు దేవుని ఉగ్రత యొక్క అపొస్తలుని చిత్రం మధ్యలో, యింతకంటె ఎక్కువ చలి పుట్టించే మాటలు ఏవీ లేవు: “తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను మహా బబులోనుకు ఇయ్యవలెనని దానిని దేవుని సముఖమందు జ్ఞాపకము చేసిరి” (16:19బి).[2]

“ప్రభువా, నీవు దయాదాక్షిణ్యములు గల దేవుడవు దీర్ఘశాంతుడవు కృపాసత్యములతో నిండినవాడవు” (కీర్తన 86:15). ఆయన ఓరిమి సాటిలేనిది (రోమా 2:4; 1 పేతురు 3:20). ఇందునుబట్టి, మానవ జాతి యొక్క బహు చెడ్డదైన అవిధేయతను దేవుడు మరచిపోయినట్టు అనేకసార్లు కనిపిస్తుంది కాని, దేవుడు దానిని మరచిపోలేదు. ఆయన నరుని ప్రేమిస్తున్నాడు; ఇకమీద చేసే ప్రయత్నం వ్యర్థమే ఔతుందనేవరకు – ఆయన నరుని హెచ్చరిస్తున్నాడు. అప్పుడు, క్షమింపబడని ప్రతి పాపాన్ని, మారుమనస్సు పొందని ప్రతి పాపాన్ని దేవుడు జ్ఞాపకం చేసికొంటాడు – మరియు ఆయన ఉగ్రత పోయబడుతుంది! 16వ అధ్యాయం చెప్పేది అంతా అదే. తన ఉగ్రత పాత్రలనుండి మనం నేర్చుకోవాలని దేవుడు కోరేది అదే.

### దేవుని ఉగ్రత నిలువచేయబడింది (15:1, 6, 7; 16:1)

“ఏడు తెగుళ్లు చేతపట్టుకొనియున్న యేడుగురు దూతలను” గూర్చి 15:1లో మనం చెప్పబడ్డాం. 15:6లో, “ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న ఆ యేడుగురు దూతలు ఆలయములోనుండి వెలుపలికి వచ్చిరి” అని మనం చదువుతాం. 15:7లో, “అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి, యుగయుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలను ఆ యేడుగురు దూతలకిచ్చెను.” 16:1లో, “–మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించుడని ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దేవదూతలతో” చెప్పింది. (పేజీ 124 చూడు.) ఆ పాత్రలను ఖాళీ చేయడాన్ని గూర్చి 16వ అధ్యాయం చిత్రిస్తుంది.

గత పాఠంలో ప్రస్తావించినట్టు, దైవికమైన తీర్పుల్లో యిది మూడవ చక్రం: మనకు మొదట ఏడు ముద్రలున్నాయి (4నుండి 7 అధ్యాయాలవరకు), తరువాత ఏడు బూరలు (8నుండి 11వ అధ్యాయంవరకు), యిప్పుడైతే ఏడు పాత్రలు (15, 16 అధ్యాయాలు).[3]

ఈ మూడు వరుసలకు పలు విషయాలు ఉమ్మడివైయుంటాయి: (1) వీటిలో ప్రతిదీ నాలుగు సన్నిహితంగా సంబంధం కలిగిన దర్శనాలు, వాటివెంట మూడు దగ్గర సంబంధం కలిగిన దర్శనాలు వస్తాయి. (2) రోమా సామ్రాజ్య పతనాన్ని సమకూర్చిన మూడు విషయాలు ప్రతిదానిలో చేర్చబడ్డాయి: ప్రకృతి విపత్తు, అంతరంగ క్షీణత, వెలుపటి దండయాత్ర. (3) ప్రతిదానికి ఆరు ఏడుల మధ్య అంతరాయముంటుంది.[4] (4) ప్రతి ఒక్కటి దేవుని శక్తి యొక్క ప్రదర్శనతో ముగించబడుతుంది. ఏదియెలాగున్నా, రెండు చివరి వరసలు దగ్గర సంబంధం కలిగి ఉన్నాయి. రెండింటికి ఉమ్మడిగానున్న కొన్ని విషయాలను గమనించు:

| బూరలు (ప్రకటన 8–11) | పాత్రలు (ప్రకటన 16) |
| --- | --- |
| 1. భూమి | 1. భూమి |
| 2. సముద్రము | 2. సముద్రము |
| 3. నదులు, జలధారలు | 3. నదులు, జలధారలు |
| 4. సూర్యుడు/ఆకాశ గోళము | 4. సూర్యుడు |
| 5. బాధింపబడడం | 5. బాధ |
| 6. యూఫ్రటీసు – మరియు సైన్యం | 6. యూఫ్రటీసు – మరియు సైన్యం |

ఈ సంబంధాన్ని బట్టి, పాత్రలను అర్థం చేసికొనడానికి, మనం తొలిగా బూరలను రివ్యూ చేయవలసియుంటుంది:[5] మనం బూరలను చదివినప్పుడు, ప్రధానంగా పాపం యొక్క ఫలితం నొక్కి చెప్పింది: విశ్వంపై పాపం యొక్క ఫలితం (మొదటి నాల్గు బూరలు), వ్యక్తిమీద (అయిదవ బూర), యితరులపైన (ఆరవ బూర). విశ్వంమీద పాప ఫలితానికి సంబంధించి, ప్రకృతి వైపరీత్యాలను, అంటే, పెను తుఫానులు, గాలి వానలు, భూకంపాలు, వరదలవంటివి. వ్యక్తిమీద పాప ఫలితానికి సంబంధించి, దోష భరితమైన మనస్సాక్షి యొక్క వేదన మరియు యితర ఫలితాలను ప్రస్తావించాం. ఇతరులపై పాప ఫలితానికి సంబంధించి, పాపం యొక్క దూర స్థలాలకు వ్యాపించు దాని ప్రభావమును సూచించే యుద్ధాన్ని ఉదాహరణగా చూచాం. మానవ జాతిని హెచ్చరిక చేసి, పాపంనుండి ఆయన వైపునకు మరలేలా పాప ఫలితాలను దేవుడు అనుమతిస్తాడు.

బూరలకు, పాత్రలకు అనేక సమాంతరాలను చూడవచ్చు, కాని పాత్రలు కేవలం "తిరిగి–పరుగెత్తే" విధానమైనట్టు ఎవరును తలంచకూడదు.[6] పోలికలు ప్రాముఖ్యమైనవే గాని, వ్యత్యాసాలు కూడ అలాటివే.

(1) వాటి చర్య యొక్క ఉద్దేశంలో బూరలకు, పాత్రలకు వ్యత్యాసముంది: బూరలతో మానవాళి పరోక్షంగా బాధింపబడ్డారు; మూడవ బూర వచ్చేవరకు కనీసం మనుష్యులు ప్రస్తావించబడలేదు (8:11). దీనికి భిన్నంగా, మొదటి బూర ఆరంభం కాగానే, నేరుగా మనుష్యులపై గురి పెట్టబడింది: ప్రత్యేకించి, "మృగము యొక్క ముద్ర గలవారు, మరియు వాని ప్రతిమకు నమస్కరించినవారు" (16:2). దేవుని ఉగ్రత పోయబడినప్పుడు, యికను కనికరముండదు.

(2) వాటి కార్యములోని ఉద్రిక్తతలో బూరలు, పాత్రలు వ్యత్యాసంగా ఉన్నాయి: సాధారణంగా, బూరల ప్రభావం మూడవ భాగాన్ని మాత్రమే బాధించింది (8:7-12; 9:15, 18). పాత్రలమీద ఆలాటి పరిమితులేవీ నియమింపబడలేదు (16:3 చూడు). దేవుని ఉగ్రత పోయబడినప్పుడు, దానికి హద్దు ఏమీ లేదు.

(3) వాటి కార్యము యొక్క వేగములో బూరలు పాత్రలు వ్యత్యాసం కలిగియున్నాయి: పాత్రలు పట్టుకొనియున్న దూతలకు ఒకే ఆజ్ఞ జారీచేయబడింది (16:1), అటు తరువాత పాత్రలు త్వరగా పోయబడినట్టున్నాయి ఒకదాని తరువాత ఒకటి. అయిదవ పాత్ర పోయబడినప్పుడు (16:8), మొదటి పాత్ర కుమ్మరించిన నాటి కురుపులు మనుష్యులు యింకను కలిగియుండిరి (16:2, 9). దేవుని ఉగ్రత పోయబడినప్పుడు, యికను ఆలస్యముండదు.

మొదటి మూడు వ్యత్యాసాలు అతి ప్రాముఖ్యమైన వ్యత్యాసాలలో భాగమైయున్నాయి: (4) పాత్రలు, బూరలు వాటి కార్యంలోని ఉద్దేశంలో వేరుగా ఉంటాయి. ముందుగానే చూచినట్టు, బూరలు బాధను, వ్యాకులతను కలిగించినా, (కొంతమేరకు మరణం కూడా వచ్చినా), వాటి ప్రాథమిక ఉద్దేశం హెచ్చరిక చేయడమే.[7] పాప నరుని దృష్టిని పరమ దేవుడు పొందగోరుతున్నాడు. బూరల ఉద్దేశం పేతురు మాటల్లో సంగ్రహం చేయబడింది: "యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, (ప్రభువు) మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు" (2 పేతురు 3:9).

మరోవైపు, పాత్రల యొక్క ప్రాథమిక ఉద్దేశం హెచ్చరించడానికి కాదు, *శిక్షించడానికే*.[8] పాత్రలు "దేవుని *ఉగ్రతతో* నిండియున్నాయి" (15:7; 15:1; 16:1, 19లను కూడ చూడు). "ఉగ్రత" అనేది *thumos* అనే గ్రీకు పదంనుండి వచ్చింది, అంటే, "మండుచున్న కోపము, బలీయమైన కోర్కె" అనే అర్థమిస్తుంది.[9] "లోపలున్న కోపావేశమునుండి మండిపడుట, మనోభావాల కలవరపెట్టు స్థితి, అంతరంగంలోని కోపావేశము."[10]

పైగా, ఈ తెగుళ్లు లేక పాత్రలు "ఇవే కడవరి తెగుళ్లు; ఎందుకంటే వీటితో దేవుని కోపము సమాప్తమాయెను"[11] (15:1). "సమాప్తము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి అర్థం "సంపూర్తి చేయబడినవి" లేక "ముగించబడినవి."[12] "నెరవేర్పునకు వచ్చిన, ముగింపునకు చేరుకున్న, పరిపక్వమైన" అనేదాన్ని యిది సూచిస్తుంది.[13] "సమాప్తమైనది!" యేసు సిలువపై పలికినప్పుడు ఆయన యిదే మాటను వినియోగించారు (యోహాను 19:30). సమస్తము సమాప్తమైనదని కాదు చర్చలో ఉన్నది సమాప్తమైనదని ఆ మాట సూచిస్తుంది.[14] ప్రకటన 15, 16ల్లో అంశం ఆలోచనలో ఉన్నది నరునితో దేవుని వ్యవహారం మానవ అలక్ష్యమనే కవచాన్ని పగలగొట్టడానికి దేవుడు సమస్తాన్ని చేసినా, ప్రయోజనం లేకుండాపోయింది. అందువలన, దేవుడు దేన్ని ఆరంభించాడో దాన్ని "ముగించడానికి" ఆయన వచ్చాడు. మానవ పాపాన్ని దేవుడు జ్ఞాపకం చేసికొనే సమయం ఆసన్నమయ్యింది!

"ఇక చాలు!" అని అమ్మ అన్నప్పుడు దాని అర్థమేమో మనలో ఎక్కువమంది గుర్తు చేసికోగలరు! ఆమె మనలను ఓరిమితో సహించింది. మాటిమాటికి మనలను

హెచ్చరించింది, మరల మరల జాగ్రత్తలు చెప్పింది. ఏదో యొక సమయంలో ఆమె సహింపుకు అంతం వచ్చింది. "ఇక చాలు!" అని ఆమె అనడం వినిపించింది. "ఇకను చాలు!" అంటే మనం చేసిన పనులకు ప్రతిఫలం అనుభవించే సమయం వచ్చిందని అర్థం. 15, 16 అధ్యాయాల్లో మారుమనస్సు పొందనొల్లని లోకానికి "ఇకను చాలు!" అని దేవుడు అన్నట్టు వర్ణిస్తాయి.[15]

అప్పుడప్పుడు ఏకాంతపు ప్రాంతాలలో కారును తోలుకొంటూ పోతున్నప్పుడు, "చివరి అవకాశం" (తరుణం) అనే మార్గపు గుర్తులను నేను చూచాను. "ఏభై మైళ్లలోపు పెట్రోలుకు ఆఖరు తరుణం" "నీటి కొరకు ఆఖరి తరుణం" "భోజనానికి ఆఖరి తరుణం" అనేలాటివి. ఒకటో రెండో సార్లు విడువబడిన కార్లను నేను చూచాను; వారు ఆ రోడ్డు గుర్తులను లక్ష్యపెట్టినట్టున్నారు. మనుష్యునిచేత – మనుష్యులచేత ఏర్పరచబడిన గుర్తులు సత్యంగా లేకపోవచ్చు; కాని "చివరి తరుణం" అని దేవుడు అంటే మాత్రం, యికను అది అంతే!

గలతీయులకు 6:7లోని సత్యాన్ని కండ్లకు కట్టినట్టు 15, 16 అధ్యాయాలు స్పష్టంగా వివరిస్తున్నాయి: "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును." దేవుని ఉగ్రత పోయబడినప్పుడు, మారుమనస్సు పొందుటకు పాపులకు ఏ అవకాశము యివ్వబడదు.

15, 16 అధ్యాయాలు తాత్కాలిక తీర్పును గూర్చి మాట్లాడుతున్నాయో లేక అంత్య తీర్పును గూర్చియే మాట్లాడుతున్నాయో వ్యాఖ్యానకర్తలు చర్చించారు. రెండు సందర్భాలు [అటు గ్రంథం యొక్క సందర్భం, యిటు కాలము యొక్క సందర్భం] కూడ రోమా సామ్రాజ్య వినాశనాన్ని సూచిస్తున్నాయి. మహా బబులోను పతనం పాత్రల యొక్క శిఖరాగ్రమైయుంది (16:19), సందర్భంలో అది రోమా పట్టణంగా గుర్తింపబడింది (17:9, 18). ఏదియెలాగున్నా, తమ్మును హింసించే రోమీయుల మీదికి దేవుడు తీర్పు చేయ వస్తాడని మొదటి శతాబ్దపు క్రైస్తవులు నిశ్చయంగా గ్రహించియుంటారు, కొన్ని వచనాలైతే (16:18–21 లాటివి) తీర్పు దినంలా వినిపిస్తుంది.

16వ అధ్యాయానికి మూడు వర్తింపులు చేయడంలో మనం క్షేమంగా ఉంటాం: (1) యోహాను దినంలో, ఈ అధ్యాయం రోమా సామ్రాజ్యానికి ప్రత్యేకమైన వర్తింపు కలిగియుంది. (2) ఎవరైనా, అటు వ్యక్తియైనా లేక దేశమైనా నిర్లక్ష్య స్వభావాన్నీ, అవిధేయతనూ విడువక కొనసాగిస్తున్నట్టయితే, దేవుడు అట్టి పరిస్థితిని సహించడు అని కూడ 16వ అధ్యాయం స్థాపించుతుంది. కీర్తన రచయిత యిలా రాశాడు: "దుష్టులును, దేవుని మరచు జనులందరును పాతాళమునకు దిగిపోవుదురు" (కీర్తన 9:17; KJV). ఈ సత్యము యొక్క ఉదాహరణతో చరిత్ర నిండియుంది. చరిత్ర పుటలగుండా నడిచిన 19 నాగరికతలలో 16 నశించిపోయాయని ప్రఖ్యాతిగాంచిన చరిత్రకారుడైన Arnold Toynbee అన్నాడు.[16] "ఈ గ్రంథంలో ఉపదేశింపబడిన సూత్రాలు సమస్త దేశాలకు అన్ని కాలాల్లో దేవుని వ్యవహారాలు ఎలా సరయినవో ఎప్పుడును ఆలాగే ఉంటాయని" Jim McGuiggan అన్నాడు.[17] (3) 16వ అధ్యాయంలో కుమ్మరింపబడిన దేవుని ఉగ్రత "చివరి దినాన" భక్తిహీనుల మీద జరుగబోయేదానికి ముంగుర్తుగా ఉంది (యోహాను 12:48). Edward McDowell యిలా అన్నాడు.

దేవుని ఉగ్రత వ్యక్తపరచబడడంలో భూసంబంధమైన మరియు అంత్య దిన సంబంధమైన అనేవాటి మధ్య క్రొత్త నిబంధనలో చేయబడిన తీవ్ర విభజన ఏమియు లేదు. చరిత్రలో ప్రదర్శింపబడిన ఉగ్రతను అంత్య తీర్పులో చివరిగా పరిపూర్ణత పొందుతుందని తలంచాలి. గనుక, రాబోయే దేవుని ఉగ్రతకు చరిత్రలో దేవుని ఉగ్రత యొక్క ప్రతి ప్రదర్శనం ముందు రుచియైయుంటుంది.[18]

ఈ అధ్యాయంనుండి మనలో ప్రతి ఒక్కరం కొన్ని పాఠాలు నేర్చుకోవలసియుంటుంది: (1) తీర్పు నిశ్చయం. (2) మనుష్యులందరు తనవైపుకు రావాలని దేవుడు కోరుతున్నాడు, మనలను తనయొద్దకు తెచ్చుకొనుటకు దేవుడు సకల ప్రయత్నాలు చేస్తాడు. (3) ఆయన కనికరాన్ని తిరస్కరించడంలోనే మనం నిలకడగా ఉన్నట్టయితే, మన హృదయాలు కఠినపరచబడతాయి. (4) అది సంభవించినప్పుడు, దేవుని ఉగ్రతను ఎదుర్కొనడం తప్ప వేరే గత్యంతరముండదు! అది జరిగినప్పుడు హెబ్రీయులకు 10:31లోని సత్యాన్ని మనం ఎరుగుతాం: "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము!"

## దేవుని ఉగ్రత పోయబడింది (16:1-9)

"జీవముగల దేవుని చేతిలో పడడం అంత భయంకరమేమీ కాదని" ఎవరైనా ఆక్షేపించవచ్చు. అది భయంకరమైనది కాదని నీవు తలంచినట్టయితే, ఏడు పాత్రలవైపు తేరి చూడు.

ఈ పాఠంలో, మొదటి నాల్గు పాత్రలను చదువుతాం. తరువాత పాఠంలో, చివరి మూడు చదువబోతాం. మనం అలా చేయకముందు, మనకు మరికొంత పూర్వ గాథ అవసరమైయుంది: పాత్రలు, బూరలకు సమాంతరంగా ఉన్నా, వాటిలో అలంకారం వ్యత్యాసంగా ఉంటుంది. ఇందుకు ఒక హేతువేమంటే, ఐగుప్తు మీదికి వచ్చిన తెగుళ్ల మీద పాత్రల సింబాలిజం అధికంగా ఉంది.[19] 15, 16 అధ్యాయాల్లోని పాత్రలు "తెగుళ్లని" అయిదు సార్లు పిలువబడ్డాయి (15:1, 6, 8; 16:9, 21). పదిలోని అయిదు తెగుళ్లు ఏడు పాత్రలలో కానవస్తాయి:[20]

మొదటి తెగులు, నీళ్లు రక్తముగా మారుట
(నిర్గమకాండము 7:14–25), రెండు, మూడు పాత్రలకు
సంబంధం కలిగియున్నాయి (ప్రకటన 16:3–7).
రెండవ తెగులు, కప్పలు దేశాన్ని కప్పాయి
(నిర్గమకాండము 8:1–15), మూడు కప్పల అలంకారాన్ని
సూచించుచుండవచ్చు (ప్రకటన 16:13).
ఆరవ తెగులు, నరులమీద జంతువుల మీద విరుచుకు పడ్డ
బాధాకరమైన చెడ్డ పుండ్లు (నిర్గమకాండము 9:8–12),
మొదటి పాత్ర ఫలితంగా పరిణమించింది (ప్రకటన 16:2).
ఏడవ తెగులు, ఐగుప్తును పాడుచేసిన వడగండ్లు
(నిర్గమకాండము 9:18–35), వడగండ్ల తెగులులో
ప్రతిబింబింపబడింది (ప్రకటన 16:21),

ఏడవ పాత్ర పోయబడిన తరువాత.
తొమ్మిదవ తెగులు, దేశాన్ని కప్పిన కటిక చీకటి
(నిర్గమకాండము 10:21-29), అయిదవ పాత్ర
ఫలితమైన చీకటివంటిది (ప్రకటన 16:10, 11).

ఇప్పుడు తొలి నాలుగు "తెగుళ్లను" చూద్దాం. మామూలుగానే, ఒక విపత్తు మీద మరొక విపత్తు వచ్చి మీద పడడం అనేది బహు ప్రాముఖ్యమైనదైన భావాన్ని కలిగిస్తుంది, లేఖనం గుండా మనం వెళ్లుతుండగా వివరాలపై కామెంట్ చేస్తాం.

**మొదటి పాత్ర భూమిమీదికి కుమ్మరింపబడింది (1, 2 వచనాలు)**

"ఆలయములోనుండి గొప్ప స్వరము ... చెప్పగా వింటిని" (1ఎ వ.). ఆలయములో ఉన్నవాడు దేవుడు ఒక్కడే గనుక (15:8), ఆయన మాట్లాడుతున్నాడు. ఆయన ఏడుగురు దూతలకు ఆజ్ఞ యిచ్చాడు: "మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించుడి" (1బి వ.). "అంతట మొదటి దూత వెలుపలికి వచ్చి తన పాత్రను భూమిమీద కుమ్మరింపగా ఆ క్రూరమృగముయొక్క ముద్రగలవారికిని దాని ప్రతిమకు నమస్కారము చేయువారికిని బాధకరమైన చెడ్డ పుండుపుట్టెను" (2 వ.). (పేజీ 125 చూడు.)

"పుండు" అని ఉపయోగింపబడిన పదం ఐగుప్తు తెగుళ్లలో దద్దురులకు ఉపయోగింపబడిన పదం ఒకటే.[21] అధికంగా బాధించే, జ్వర పీడితమగు బాధాకరమైన గడ్డలను మనలో కొందరు గుర్తు చేసికొనగలరు. దేహమంతా ఆలాటివాటితో నింపబడితే ఎలాగుంటుందో మనం ఊహించగలం! "పుండు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదంలో చర్మపు కురుపులు, క్యాన్సర్, కుష్ఠువంటి పలు చర్మపు రోగాలను చేర్చవచ్చు.

పాత్రలను అక్షరార్థంగా తీసికొన కూడదని గ్రహించాలి. తమ పాపమును బట్టి నరులు తమమీదికి తెచ్చుకునే బాధకు, వేదనకు ఈ పుండ్లు సింబల్స్ మాత్రమే. ఇవి భౌతికమైన వ్యాధులు కావచ్చు, అయితే యిందులో యింకా ఎక్కువ చేర్చబడియుంటుంది.

"బాధాకరమైన ఈ చెడ్డ" పుండ్లు "క్రూరమృగము యొక్క ముద్ర గలవారికిని దాని ప్రతిమకు నమస్కారము చేసినవారికిని" పుట్టాయి. అంటే, చక్రవర్తి ఆరాధనకును, దానికి సంబంధించినవాటిని చేసినవారికిని (కలిగాయి). నేడు, యితర దేవతలను పెట్టుకున్న వారందరును, యితర ప్రజలును, దేవునికి ముందు ఎవరిని, వేటికి పెట్టుకున్నవారైనా యిందులో చేర్చబడతారు (నిర్గమకాండము 20:3 చూడు).

**సముద్రంలో రెండవ పాత్ర కుమ్మరించబడింది (3 వ.)**

"రెండవ దూత తన పాత్రను సముద్రములో[22] కుమ్మరింపగా సముద్రము పీనుగ రక్తమువంటిదాయెను. అందువలన సముద్రములో ఉన్న జీవజంతువులన్నియు చచ్చెను" (3 వ.).

రెండవ బూర ఊదినప్పుడు, సముద్రములో మూడవ భాగము రక్తముగా మార్చబడెను, కాని యిప్పుడైతే సముద్రమంతయు "పీనుగ రక్తమువంటిదాయెను":

వాంతి వచ్చేలా, కంపు కొట్టేలా మారింది. గడ్డ కట్టిన రక్తంతోను పీనుగలతోను యితర సముద్ర జీవులతో సముద్ర తీరాలన్నీ కంపుతోను నింపబడినట్టు, నా మనస్సులో నేను చూడగలుగుతున్నాను. కంపు భయంకరంగా ఉండియుండవచ్చు.

మరల, ఈ దృశ్యాన్ని అక్షరార్థంగా తీసికొనకూడదని నేను నొక్కి చెప్పుతున్నాను. సముద్రాల్లో ఉన్న నీరంతా రక్తంగా మారేది ఎన్నడూ ఉండదు. ఇది అలంకారికం. ఆ దినాల్లో, వర్తకానికిని, చేపల పరిశ్రమకును ప్రధాన భోజనాధారానికిని దేశములు సముద్రంమీద ఆధారపడేవారు. పాపం యొక్క భయంకరమైన పరిణామాలను ఈ దృశ్యం యిలా నొక్కి చెప్పుతునే ఉంది: పాపము జీవితాన్ని భంగం చేస్తుంది. పాపం దేన్ని తాకుతుందో దాన్ని పాడుచేస్తుంది. తేటగా చెప్పాలంటే, పాపం కంపు కొట్టుతుంది! మనుష్యుని యొక్క గాని, దేవుని యొక్క గాని చట్టాలను గౌరవించని మనుష్యులు తమ పట్టణంలోనికి ఒక సువార్తికుని పిలిచారు. అతడు చుట్టూ పారజూచి, “ఈ స్థలంలో పాపం వాసన కొట్టుతుంది” అని అన్నాడు! పాపానికి వేరైన పరిమళం లేకపోవచ్చు, భక్తిగలవారి నాసికారంధ్రాలలోను, దేవుని నాసికారంధ్రాలలోను అది కంపుగా కొట్టుతునే ఉంటుంది.

**భూజలముల మీద మూడవ పాత్ర కుమ్మరింపబడుతుంది (4–7 వచనాలు)**

మూడవ పాత్ర రెండవదానితో సంబంధం కలిగియుంది: “మూడవ దూత తన పాత్రను నదులలోను జలధారలలోను కుమ్మరింపగా అవి రక్తమాయెను” (4 వ.).[23] (పేజీ 126 చూడు.)

నైలునది రక్తంగా మారినప్పుడు, నీళ్లకొరకు ఐగుప్తీయులు బావులు త్రవ్వుకున్నారు (నిర్గమకాండము 7:24), అయితే ప్రకటన 16లోని మూడవ తెగులు కాలంలో, జలధారలు – నీటి మూలములు సహా రక్తంగా మారిపోయాయి. నీళ్లు దొరకకపోయాయి. Leon Morris యిలా అన్నాడు, “త్రాగ నీరు లేకుంటే నరజాతికి భవిష్యత్తు లేదు.”[24] James Strauss యిలా అన్నాడు, “నీరు లేకపోయినందున కలిగే ఆవేదన మానవ అనుభవంలో మహా వేదనకరమైయుంటుంది.”[25]

లోకంలో ఉన్న నీరంతయు ఒకనాడు రక్తంగా మారిపోతుందని దీని అర్థమా? అక్షరార్థంగా భావించేవారు అలా అనుకుంటారు. “కోకో కోలాకు ఎక్కువ గిరాకీ ఉంటుందని” కూడా ఒక రచయిత ఆలోచన చెప్పాడు.[26] స్థిరంగా చెప్పే జవాబు అది కాదు, “దీన్ని అక్షరార్థంగా తీసికోకూడదు. ఇవి కేవలం సింబల్స్ మాత్రమే!” రక్తము యొక్క అలంకారము రెండవ, మూడవ పాత్రలతో ఉపయోగించబడింది ఎందుకంటే ఆత్మ ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాడు – ఆ విషయం 6, 7 వచనాలలో నొక్కి చెప్పబడింది:[27] “దీనికి వారు పాత్రులే. నీవు ఈలాగు తీర్పుతీర్చితివి గనుక నీవు న్యాయవంతుడవని జలముల దేవదూత చెప్పగా వింటిని.[28] అందుకు – అవును **ప్రభువా,** దేవా, సర్వాధికారీ,[29] నీ తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవని బలిపీఠము చెప్పుట వింటిని.”

“జలముల దేవదూత” అనే ప్రయోగం బైబిల్లో మరెక్కడా కన్పించదు. ఈ దూత భూ జలములపై బాధ్యతగలవాడై యుండవచ్చు, లేదా భూ జలముల మీద తన పాత్రను

కుమ్మరించిన దూతయై ఉండవచ్చు. తన ఉగ్రతను కుమ్మరించడంలో దేవుడు సత్యవంతుడును, న్యాయవంతుడైయున్నట్టు అతడు నిర్బంధిస్తున్నాడు.[30] "ఈ తీర్పులలో నీవు న్యాయవంతుడవైయున్నావు" అని NIV అంది.

కొట్ట వచ్చినట్టు కన్పించే ఈ మాటలలో దేవుని కార్యములోని న్యాయము నొక్కి చెప్పబడింది: "పరిశుద్ధుల రక్తమును ప్రవక్తల రక్తమును[31] వారు కార్చినందుకు తీర్పు తీర్చి వారికి రక్తము త్రాగనిచ్చితివి; దీనికి వారు పాత్రులే."[32]

బంగారము కొరకైన అతని ప్రేమనుబట్టి దక్షిణ అమెరికాలోని ఇన్‌కా సామ్రాజ్యాన్ని స్పెయిన్ దేశపు పరిశోధకుడైన Francisco Pizarro నాశనం చేసిన వృత్తాంతం నాకు జ్ఞాపకం వస్తుంది. కట్టుకథ ప్రకారం, Pizarro హత్య చేయబడినప్పుడు, అతని శత్రువులు బంగారాన్ని అతని గొంతులో కుక్కి, "నీవు బంగారం కోరుకున్నావు, నీవు బంగారాన్ని పొందావు"[33] అని అన్నారట!

క్రైస్తవుల రక్తాన్ని చిందించినవారితో దేవుడు ఏమి చెప్పినట్టున్నాడంటే, "మీరు రక్తం కోరారు గనుక మీకు రక్తమే యివ్వబడుతుంది – మీ నోళ్లను నింపడానికి రక్తం, మీ డొక్కలు నింపడానికి రక్తం – మిమ్మును తృప్తిపరచడానికిని, ఊపిరి తిరుగకుండ చేయడానికి రక్తం మీకియ్యబడింది." ఎదోముకు తన వర్తమానమేమైయుండిందో, రోముకును ఆయన వర్తమానమదే: "నీవు చేసినట్టే నీకును చేయబడును, నీవు చేసినదే నీ నెత్తిమీదికి వచ్చును" (ఓబద్యా 15బి).

7వ వచనంలో రెండు గొప్ప సత్యాలు ప్రతిబింబింప చేయబడ్డాయి. దేవుని ఉగ్రతను పొందేవారు తమ బాధలను తమ మీదికే తెచ్చుకుంటారు.

హై స్కూలు ముగించే సంవత్సరంలో డ్రగ్స్ వేసికొనడానికి అలవాటుపడిన ఒక కుమారుడు ఒక తండ్రికి ఉన్నాడు. ఆ పిల్లవాడు డ్రగ్స్‌కు అలవాటుపడ్డాడు. తండ్రికి ఆ సంగతి తెలిసినప్పుడు, తన బిడ్డను ఎదుర్కొన్నాడు. అందులో ఉన్న యిబ్బందిని తండ్రి వానికి వివరించాడు. వారు కలిసి డ్రగ్స్, వాటి ఫలితాలకు సంబంధించిన సాహిత్యాన్ని చదివారు. డ్రగ్స్‌నుండి నాశనమైన అనేక జీవితాలను గూర్చి ప్రత్యేకించి తండ్రి వానికి సూచించాడు. తన తండ్రి యొక్క "పాత పద్ధతుల" ఆలోచనలను హేళన చేశాడు. "నీవు డ్రగ్స్ మరల ఉపయోగించితే, కుమారునిగా నీకున్న విశేషాధికారాలను నీవు పోగొట్టుకుంటావని" తండ్రి వానిని హెచ్చరించాడు. అయినా కుమారుడు అవిధేయుడయ్యాడు – వాని తండ్రి భయపెట్టాడు. తండ్రిగా తన కుమారునికి ఏమి చేయాలో అన్ని రూపాలుగా సహాయపడి ఆ అలవాటును మాన్పించ జూచాడు. అతడు ప్రార్థించాడు, బతిమాలాడు, విన్నవించుకున్నాడు. ఆ కుమారుడు పెద్దవాడైన తరువాత, వాని చికిత్సకు డబ్బు ఖర్చుపెట్టడానికి పూనుకున్నాడు. తన తండ్రి భీతిని హేళనచేసి తండ్రి హెచ్చరికలను అతడు అలక్ష్యం చేశాడు. చివరికి, ఒక శనివారం రాత్రి, సారాయి కొట్టును దోచుకోవాలనే ప్రయత్నంలో ఆ యువకుడు కాల్చి చంపబడ్డాడు.[34]

ఆ కుర్రవాని చావుకు కారకులెవరు? తన కుటుంబమా? అతని తండ్రియా? ఆ యువకుడు తన తీర్పును తన నెత్తిమీదికి తెచ్చుకున్నాడని మనలో ఎక్కువమంది అంగీకరిస్తారు. తన్ను కాపాడడానికి అతని తండ్రి చేసిన ప్రతి ప్రయత్నాన్ని అతని మొండి మెడవంచని స్వభావంతో వ్యతిరేకించాడు.

ఆలాగే, దేవుడు నరులను తన యొద్దకు నడిపించడానికి తన భాగాన్ని సంపూర్తిగా చేశాడు. వ్యక్తపరచబడిన దేవుని ప్రేమను, ఆయన హెచ్చరికలను అలక్ష్యం చేస్తే, వారు తమ తీర్పును తమమీదికి తెచ్చుకుంటారు. చాల కాలం క్రిందట దేవుడు ఇశ్రాయేలీయులకు యిలా తెలియజేశాడు,

> నేను నేడు నీకాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చిన మాట విననియెడల ఈ శాపములన్నియు నీకు సంభవించును. ...
>
> నీవు నన్ను విడిచి చేసిన నీ దుష్కార్యములచేత నీవు హతము చేయబడి వేగముగా నశించువరకు, నీవు చేయ బూనుకొను కార్యములన్నిటి విషయములోను యెహోవా శాపమును కలవరమును గద్దింపును నీ మీదికి తెప్పించును (ద్వితీయోపదేశకాండము 28:15, 20).

రెండవ సత్యమేమంటే, దేవుని అమరికలో, శిక్ష "నేరమునకు తగినదై" ఉంటుంది. ఈ వాస్తవపు ఉదాహరణలతో బైబిలు నిండియుంది:

> ఫరో యూదులలోని మగ శిశువులను ముంచివేయడానికి ప్రయత్నించాడు, కాని కడకు ఎర్ర సముద్రంలో ముంచి వేయబడింది అతని సొంత సైన్యమే. హామాను మొర్దెకైని ఉరి కొయ్యమీద ఉరి తీయించి యూదులను అంతరింపజేయ సంకల్పించాడు; కాని అదే కొయ్యమీద తాను ఉరితీయబడ్డాడు, అతని కుటుంబం అంతరింపజేయబడింది (ఎస్తేరు 7:10; 9:10). రాజైన సౌలు దేవునికి లోబడడానికి అమాలేకీయులను పూర్తిగా నశింపజేయడానికి నిరాకరించాడు, కడకు తానే అమాలేకీయునిచే చంపబడ్డాడు (2 సమూయేలు 1:1-16).[35]

దూత మాట్లాడుట చాలించిన మీదట, యోహాను మరొక స్వరం విన్నాడు - ఎదురు చూడని మూలంనుండి అది వచ్చింది: *బలిపీఠం మాట్లాడింది.* "-అవును **ప్రభువా,** దేవా, సర్వాధికారీ, నీ తీర్పులు సత్యములును న్యాయములునైయున్నవి" (7 వ.). గతంలో మనం చూచిన సంయుక్త బలిపీఠమిది: హతసాక్షుల రక్తమున్నదక్కడే (6:9), అది పరిశుద్ధుల ప్రార్థనలతోను జతకూడియుంది (8:3).[36] ముందుగా, బలిపీఠపు కొమ్ములనుండి ఒక స్వరం వచ్చింది (9:13); యిప్పుడు బలిపీఠంనుండే స్వరం వచ్చింది. సాధారణంగా బలిపీఠాలు మాట్లాడవు - కాని దర్శనంలో ఏదైనా సంభవించవచ్చు. (బలిపీఠం ప్రక్కలో నోరు తెరువబడి మాటలు రావడాన్ని ఊహించు.) బలిపీఠం మాట్లాడడం దూత యొక్క ప్రతిపాదనను బలపర్చడమే దాని ఉద్దేశం: తన ఉగ్రతను కుమ్మరించడంలో దేవుడు న్యాయవంతుడే!

సమయం వచ్చినప్పుడు తన ప్రజల తప్పులన్నిటి ఒప్పులుగా చేసి వారికి న్యాయము తీర్చునని ప్రకటన యొక్క అసలు పాఠకులు ఎరుగుట ప్రాముఖ్యం. నేడు దాన్ని మనం ఎరుగుట కూడా ప్రాముఖ్యమే.

> ఇది మ్రోగనిమ్ము: **న్యాయం జరుగుతుంది.** భూమిమీద జరిగిన భక్తిహీనత అంతటికి లెక్కించే దినం ఒకటి వస్తుంది. తప్పు ఏమి జరిగిందో ఆశ్చర్యపోతూ అనాథ ఆశ్రయంలో ఒంటరిగా కూర్చుండి కన్నీళ్లు కార్చుకొంటున్న బాల బాలికల కన్నీళ్లకును, త్రాగుబోతుల

కాళ్ల చేతల దెబ్బల క్రింద స్పృహ తప్పి పడిపోయిన కష్ట జీవులైన భార్యల (స్థితికి); భయపెట్టబడి పాడుచేయబడిన యౌవన బాలికల అవమానానికిని, అపకీర్తికిని; అప్పులు పెట్టే క్రూరుల అధికారం క్రింద అణిగిపోయే పేదల జీవితాలకు; ... వివాహ బంధానికి వెలుపట జన్మించిన చిన్నారులకును [అవమానకరంగా పెంచబడేవారికిని] వీరందరికి ఒక దినముంది! న్యాయం జరుగుతుంది ... దేవుడు ఉన్నట్టయితే, తీర్పు దినం ఒకటి ఉండి తీరాలిసిందే. ఆ దినమున అవును ప్రభువా! అంటూ బలిపీఠం కేకవేస్తుంది.[37]

## నాల్గవ పాత్ర సూర్యుని మీద పోయబడింది (8, 9 వచనాలు)

నాల్గవ పాత్ర ఖాళీ చేయబడే సమయం ఆసన్నమయ్యింది. "నాలుగవ దూత తన పాత్రను సూర్యునిమీద కుమ్మరింపగా" (8ఎ వ.). నాల్గవ బూర ఊదినప్పుడు, సూర్య చంద్ర నక్షత్రములు చీకటి కమ్మాయి (8:12); ఇప్పుడైతే సూర్య కిరణాల వేడి అధికం *చేయబడింది:* "మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇయ్యబడెను.[38] కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాలిపోయి" (16:8బి, 9ఎ).[39] (పేజీ 127 చూడు.) "గొప్ప కాల్పుతో మనుష్యులు కాల్చబడ్డారని" అక్షరార్థం.

నేను యిది వ్రాసేటప్పుడు, కొన్ని నెలలుగా దక్షిణ యు. ఎస్.లో ఎక్కువ భాగం భయంకరమైన వేడికి గురి చేయబడింది. అగ్ని (కొన్ని చోట్ల) రగులుకొంది; కొందరు చచ్చిపోయారు; వేలమంది బాధింపబడ్డారు.[40] 8, 9 వచనాలలో వ్యక్తపరచబడిన తీవ్రమైన వేడి యిటీవల వచ్చిన వేడిగాడ్పులు పోల్చదగినవి కావు. కాని ఆ తెగులులో ఏమి యిమిడియుందో కొంతవరకు గ్రహించుకోవచ్చు. భవిష్యత్తులో ఏదో యొకనాటికి ఈ సంభవం నియమింపబడింది కాదని నేను మరోసారి నొక్కి చెప్పుతున్నాను. అది అక్షరార్థమయ్యింది కాదు. అయితే పాపము యొక్క భయంకరమైన పర్యవసానాలను పరిశుద్ధాత్మ ప్రదర్శింప కొనసాగిస్తున్నాడు. అవిధేయత యొక్క మంటను అవమానాన్ని ఎరుగనివాడెవడు?

ఈ మొదటి నాల్గు పాత్రలను వెనుకకు తిరిగి మనం ఒక్కసారి చూచినప్పుడు, వీటికి లోనుచేయబడినవారు తన చేతులు చాచి దేవునికి తమ్మును లోబరచుకొనడానికి సిద్ధంగా ఉంటారనిపిస్తుంది కాని 9వ వచనంలో విపత్కరమైన స్పందన కన్పిస్తుంది: "యీ తెగుళ్లమీద అధికారముగల దేవుని నామమును దూషించిరి గాని, ఆయనను మహిమపరచునట్లు వారు మారుమనస్సు పొందినవారుకారు" (9బి వ.). 15, 16 అధ్యాయాలలో ఉపయోగింపబడిన నిర్గమకాండపు అలంకారాన్ని మనస్సులో నిలుపుకొని, తొలి తెగుళ్లకు ఫరో స్పందనన గుర్తు చేస్తుంది. ఫరో తన "హృదయాన్ని కఠినపరచు కొనినట్టు" మాటిమాటికి చెప్పబడింది (నిర్గమకాండము 8:15, 32; 7:13; 8:19లను కూడ చూడు).[41] ఎవరి మీద పాత్రలు కుమ్మరించబడ్డాయో, వారే స్వయంగా బాధలను తమమీదికి తెచ్చుకున్నారు, అయినా వాటి నిమిత్తము వారు దేవుని నిందించారు. ఈ స్పందన ఆశ్చర్యంగా ఉంది – అయితే యిది అనుదినము అనుకరించి నవ్వించ బడుతుంది.[42]

మనం బూరలను గూర్చి చదివినప్పుడు, మొదటి నాల్గింటిని మనం ప్రకృతి వైపరీత్యాలుగా గుర్తించాం. ఆలాటి వర్తింపే మొదటి నాల్గు పాత్రల విషయంలో చేయవచ్చు

– ప్రత్యేకించి ఆలాటి వైపరీత్యాలు పాప ఫలితాలుగా పరిణమించాయి.[43] ఇది నిజమని ఊహించి (కనీసం సాధారణమైన మార్గంలో), ఒక ప్రత్యేకమైన వైపరీత్యాన్ని గూర్చి నీవు యిలా అడుగవచ్చు, "ఇది బూర (హెచ్చరికయా) లేక పాత్ర (శిక్షయా)?" నీవు నన్ను ఆ ప్రశ్న అడిగినట్టయితే, "నాకు తెలియదు – ఎవనికే తెలియదు" అనేది నా జవాబైయుంటుంది. William Hendriksen యిలా అన్నాడు: "ఒక వ్యక్తికి ఫలాని విపత్తు తీర్పు బూరయైయుండవచ్చు, మరియొకనికి అదే సంభవం ఉగ్రత పాత్రయై ఉండవచ్చు. ఆలాగున, రాజైన హేరోదు అగ్రిప్ప Iను నరకానికి విసరివేసిన రోగమే యితరులకు హెచ్చరికగా పని చేయవచ్చు."[44]

ప్రతి విపత్కరమైన సంభవాన్ని హెచ్చరికగా గాని శిక్షగా గాని విభాగించే ప్రయత్నం మొదటి నాల్గు పాత్రల సందేశాన్ని (లేక విషయాన్ని) పోగొట్టుకొనడమే ఔతుంది. సామెతలు 13:15లాంటి లేఖన భాగాల్లోని సత్యాలను అమలుచేయడానికి దేవుడు ఈలాటి సంఘటనలను సాధారణమైన విధానంలో వాడుకుంటాడు: "విశ్వాస ఘాతుకుల మార్గము కష్టము" (KJV). ప్రత్యేకించి, ఆయన పాపాన్ని జ్ఞాపకం చేసికొనే దినం వస్తుందనే సత్యాన్ని అమలుచేయడానికి ఆయన వీటిని ఉపయోగించుకుంటాడు!

## ముగింపు

దేవుడు మన పాపములను జ్ఞాపకం చేసికొనడం భయంకరమైనదనే సంగతి ఈ నాలుగు ఉగ్రత పాత్రలను చదివిన ఎవరినైనా ఒప్పించియుండాలి. "కాని నేను పాపం చేశాను! నాకు ఏమి నిరీక్షణ ఉంది?" అని నీవు కేకవేయవచ్చు. ప్రకటన 16:9ని హెబ్రీయులకు 8:10–12తో సరితూచవలసియుంటుంది:

> నేను చేయబోవు నిబంధన (యిదే) వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయములమీద వాటిని వ్రాయుదును. నేను వారికి దేవుడునైయుందును వారు నాకు ప్రజలైయుందురు. ... నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను ... ."

తీర్పులో దేవుడు నీ పాపాన్ని జ్ఞాపకం చేసికొనడని నీవు ఎలా నిశ్చయం కలిగి యుండగలవు? నీవు పాపం చేశావని గుర్తు తెచ్చుకో (యెహెజ్కేలు 36:31),[45] నీ పాపముల విషయమై మారుమనస్సు పొందు (లూకా 13:3). తరువాత, దేవుడు నీ కొరకు ఏమి చేశాడో జ్ఞాపకం చేసికొని (2 తిమోతి 2:8), ప్రేమతోను, విశ్వాసంతోను ఆయనవైపుకు తిరుగు (యోహాను 3:16). తరువాత బైబిలు ఏమి బోధిస్తుందో జ్ఞాపకం చేసికో (యూదా 17), అప్పుడు ప్రభువుకు బాప్తిస్మమందు లోబడు (అపొస్తలుల కార్యములు 2:38). చివరిగా, ఆయనను ప్రేమించి సేవించడమంటే ఏమో ఎరిగి (ప్రకటన 2:5), నమ్మకమైన క్రైస్తవ జీవితాన్ని జీవించు. అప్పుడు నీవు "దేవుని జ్ఞాపకార్థ గ్రంథంలో" ఉంటావు. అది ఆయనకు భయపడి ఘనపరచేవారికి సంబంధించినవారి రికార్డు (మలాకీ 3:16)!

"దేవుని యొద్దనుండి పారిపోయే ఏకైక మార్గం ఆయన యొద్దకు పరుగెత్తి పోవడమే" అని చెప్పబడింది.[46] దేవుని ఉగ్రతనుండి పరుగెత్తి పారిపో జూడడం, ఆయన కనికరమునొద్దకు పరుగెత్తుకొని వచ్చుటయే. దేవుడు నిన్ను రక్షించగోరుచున్నాడు కాని నీవు ఆయనయొద్దకు విశ్వాసము విధేయతతో రావలసియుంటుంది. నీవు ఆ పని చేయకుంటే, నేడే దాన్ని చేయి!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి పర్యాయ నామాలు: "మన దేవుడు దహించు అగ్ని" (హెబ్రీయులకు 12:29); "దేవుడు చెప్పినప్పుడు, 'అంతే చాలు' "; "తీర్పు కొరకు దేవుడు పచ్చ జెండా ఊపితే"; "తిరిగి వచ్చే ప్రసక్తియేలేదు." "తుఫాను సంబంధిత దేవుని ఉత్తర దిశ" Batsell Barrett Baxter వరుసకు వస్తే.

సూచనలు

[1]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 126. [2]18:5 కూడ చూడు. పాత నిబంధనలో ఈలాటి ప్రయోగాల కొరకు యెహెజ్కేలు 21:25; హోషేయ 9:9లను చూడు. [3]ఏడవ ముద్ర ఏడు బూరలను తెస్తే, ఏడవ బూర ఏడు పాత్రలకు రంగం సిద్ధం చేశాయి. ప్రకటన 2లో కన్పించే "క్రైస్తవులు ప్రార్థించినప్పుడు" అనే పాఠంలో ముద్రలు, బూరలు, పాత్రలపై చర్చను చూడు. [4]ఆరు, ఏడు పాత్రల మధ్యలో అంతరాయాన్ని కొందరు రచయితలు చూడరు. 16:13–16లో దృశ్యం ఆరవ పాత్రలో భాగమైయున్నట్టు వారంటారు. [5]"మేల్కొలుపు–దేవుని పిలుపు" అనే పాఠాలను రివ్యూ చేయవచ్చు, "పాపము యొక్క స్వనాశన స్వభావం," "ముందుగా నరకపు రుచి," "దేవుని హెచ్చరికలను అలక్ష్యం చేసే అవివేకం" ప్రకటన 3వ పుస్తకంలో చూడు. [6]"Re-run" వేసవి నెలల్లో ప్రత్యేకించి తిరిగి వేసే టి. వీ. ప్రోగ్రాములను సూచిస్తుంది. "Replay" అనే పదం కూడా ఉపయోగించవచ్చు. [7]ఈ ప్రతిలోని మూడు వరుసల *progression* నోట్సు చూడు. [8]"ప్రాథమిక ఉద్దేశం" అనే ప్రయోగం నేను వినియోగించాను. ఎందుకంటె "వారు మారుమనస్సు పొందలేదు" అనే ప్రయోగ అవకాశం కొరకు (16:9, 11). మనుష్యులు మారుమనస్సు పొందగలిగేవారే అని ప్రయోగం సూచిస్తుంది. దేవుని వైపుకు తిరుగవచ్చు. రెండవ ఉద్దేశం కొందరిని హెచ్చరించి మారుమనస్సుకు తెచ్చేదైయుంటుంది. మారుమనస్సు పొందనొల్లని కఠిన హృదయులను శిక్షించడం ప్రాథమిక ఉద్దేశమైయుంది. [9]W. E. Vine, Merrill F. Unger, and William White Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 688. [10]Ibid., 26. "కోపము" *orge* అనే బహు సామాన్య పదానికిని, *thumos,* "మనస్సును స్థిరం చేసికొని పగతీర్చుకోవాలనే స్థితికిని వ్యత్యాసమున్నట్టు" Vine తేడా చూపుతాడు. దేవుని ఉగ్రత *(thumos)*లో పగతీర్చుకొనే ఉద్దేశం లేదు.

[11]KJVలో "filled up" "నింపబడిన" అని ఉంది, భావాన్ని అది సరిగా తెలుపదు. NKJVలో "complete" "సంపూర్ణమైన" అని ఉంది. [12]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 401. [13]James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 97. [14]అంటే, ప్రకటన 16లో ఉపయోగించిన మాటలను బట్టి తీర్పు దినం చర్చలో ఉందో లేదో అనే ప్రశ్న సెటల్ కాలేదు. [15]"ఇక చాలును!" అని దేవుడు అన్న బైబిలు ఉదాహరణలు – అటు వ్యక్తులకు, దేశాలకు చేర్చగోరవచ్చు – అహాబు, యెజెబెలు, బబులోను, ఇశ్రాయేలు, మరియు హేరోదు. [16]W. B. West, Jr., *Revelation Through First-*

*Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 108నుండి ఈ వాక్యము సేకరించబడింది. [17]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 227. [18]Edward A. McDowell, *The Meaning and Message of the Book of Revelation* (Nashville: Broadman Press, 1951), 164. [19]గత పాఠంలో, నిర్గమకాండం భాష 15, 16 అధ్యాయాల్లో ఉన్నట్టు మనం నొక్కి చెప్పాం. [20]అసలైన ఐగుప్తు తెగుళ్లను రివ్యూ చేయడానికి నీవు సమయం తీసికోవచ్చు.

[21]పాత నిబంధన గ్రీకు తర్జుమా (సెప్టూజెంట్)లో వాడబడిన మాటల ఆధారంగా ఈ ప్రతిపాదన చేయబడింది. [22]రెండవ దూత తన పాత్రను కుమ్మరించినదాని ఉదాహరణ గత పాఠంలో కన్పిస్తుంది. [23]అవి ఒకదానికొకటి దగ్గర సంబంధం కలిగియున్నందున 2, 3 పాత్రలను ఒకటిగా ఉదహరించుమని నేను Brian Wattsను అడిగాను. ఈ ఉదాహరణలో నీవు ముగ్గురు దూతలను చూస్తావు. ఎడమవైపున ఉన్నది రెండవ దూత, తన పాత్రను సముద్రములో పోశాడు. మధ్యలో ఉన్నవాడు తన పాత్రను భూ జలములమీద పోశాడు. కుడివైపున ఉన్నవాడు "జలములపైనున్న దూత" న్యాయవంతుడైనందుకు అతడు దేవుని స్తుతించాడు. ("జలములమీదనున్న దూత" వేరైన దూత కావలసిన అవసరం లేదు; పాఠంలోని కామెంట్లను చూడు.) [24]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 188. [25]James D. Strauss, *The Seer, the Saviour, and the Saved,* Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1963), 222. [26]Hal Lindsey, quoted in McGuiggan, 237. [27]మూడవ బూర ఊదినప్పుడు, భూజలములు కూడ త్రాగనశక్యమయ్యాయి – ఎందుకంటే అవి చేదుగా చేయబడ్డాయి. "శిక్ష నేరానికి తగినదైనట్టు" చెప్పడానికి గాని మూడవ పాత్ర పోయబడినప్పుడు రక్తము అలంకారంగా ఉపయోగించబడింది. [28]11:17లో వర్తమాన భూత కాలములో అని మాత్రమే వినియోగించబడింది ("భవిష్యత్కాలములో" ఉండు అని ఉపయోగింపబడలేదు) ఎందుకంటే ఆయన అప్పటికి తీర్పులోనికి వచ్చాడు. [29]దూత యొక్క మాటలు 15వ అధ్యాయంలోని మోషే కీర్తన, గొఱ్ఱెపిల్ల కీర్తనలోని మాటలవలె ఉన్నాయి. దేవుడు "పరిశుద్ధుడు" అనేదానికి సంబంధించి, 15:4 చూడు. [30]నెహెమ్యా 9:33 చూడు.

[31]"పరిశుద్ధులు, ప్రవక్తలు" అనే ప్రయోగం చేయడంలో రెండు రకాలైన క్రైస్తవులున్నారని చెప్పలేదు, "కాని తమ్మును నడిపించినవారితో చేర్చి క్రైస్తవులందరు అని చెప్పే ఒక విధానమది." ఆది సంఘపు నాయకులలో ప్రవక్తలున్నారు (ఎఫెసీయులకు 4:11 చూడు). [32]"వారు అర్హులు" అని ఆది భాషలో ఉంది (KJV చూడు). రోమా 1:32లో పౌలు అదేవిధంగా "అర్హులు" అనే పదం "మరణమునకు అర్హులనే" భావంతో ఉపయోగించాడు. [33]ఈ ఉదాహరణ John Risseనుండి తీయబడింది. "The Final Cycle of Judgment," Sermon preached at the Southern Hills church of Christ in Abilene, Texas, on 2 June 1991. Details came from *The 1997 Grolier Multimedia Encyclopedia,* s.v. "Pizarro," by David G. Basile. [34]ఈ ఉదాహరణ Billy Grahamనుండి సేకరించబడింది. *Approaching Hoofbeats: The Four Horsemen of the Apocalypse* (New York: Avon Books, 1985), 242-43. [35]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 610. నీవు ఈ ఉదాహరణలకు చేర్చవచ్చు. [36]"నీకు ప్రశ్నలున్నాయా? దేవునికి జవాబులున్నాయి!" అనే ప్రకటన, పుస్తకం 2లో కన్పించే బలిపీఠం మీద నోట్సు చూడు. [37]McGuiggan, 238. [38]అది "ఇవ్వబడింది" అనే ప్రయోగంపై ఎల్లప్పుడు దృష్టి నిలుపు. దేవుడు అధికారియైయున్న సంగతిని అది తిరిగి చెప్తుతోంది. [39]ఈ పాత్రకు ఐగుప్తు తెగుళ్లలో సమాంతరమైనది ఏదీ లేదు. యెషయా 49:8–10 పాత నిబంధన పూర్వ చరిత్రను అందించవచ్చు. దేవుని న్యాయమునకు లేఖనములతో తరచుగా అగ్ని ఉపయోగింపబడింది. (కీర్తన 97:3–7; 104:4; యెషయా 47:13, 14; 50:11లను చూడు.) [40]ఎండ వేడిమితో కాల్చబడినదానికి నీ సొంత ఉదాహరణనివ్వవచ్చు. ధాన్యాన్ని దూదిని కూర్చుతూ వేసవిని గడిపినవి నాకు గుర్తుకు వస్తాయి. అది వేడిగా ఉండేది!

[41]మరొక పాత నిబంధన సమాంతరం కొరకు ఆమోసు 4:9 చూడు. [42]తరువాత పాఠంలో మనం దీన్ని విస్తరించి చర్చించుకోవచ్చు. [43]రోమా సామ్రాజ్య పతనాన్ని తెచ్చినవాటిలో ప్రకృతి వైపరీత్యాలు ఒకటైయున్నట్టు మరల గుర్తుపెట్టుకో. [44]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 194. అదే సమయంలో అదే వైపరీత్యం ప్రభువునందు ఎదుగుటకు క్రైస్తవునికి అవకాశంగా ఉందని కూడ చేర్చవచ్చు. [45]యెహెజ్కేలు 36:31; 2 తిమోతి 2:8; యూదా 17ల్లో ("remember") "జ్ఞాపకం" అనే పదాన్ని గమనించు.

నీవు ఈ పాఠాన్ని వినియోగించినప్పుడు ఈ లేఖన భాగాలను చదివి కామెంట్ చేయగోరవచ్చు. [46]Chuck Colclasure, *The Overcomers,* quoted in Morris, 190.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. వారి పాపములను దేవుడు "జ్ఞాపకం చేసికొంటాడని" ఎక్కువమందికి తెలుసా? వారికి తెలిసియుంటే, వారు దాన్ని లక్ష్యపెడతారా? వారు లక్ష్యపెట్టాలి కదూ?
2. ఏడు ముద్రలు, ఏడు బూరలు, ఏడు పాత్రలకు మధ్యగల సంబంధాన్ని రివ్యూ చేయి.
3. ఏడు బూరలను ఏడు పాత్రలతో పోల్చి చూడు. వాటికి ఉమ్మడిగానున్నదేమి? అవి ఏ విధంగా వ్యత్యాసంగా ఉంటాయి?
4. పాత్రలు తాత్కాలికపు తీర్పులంటావా లేక అంత్య తీర్పని అంటావా? ఈ పాఠం ప్రకారం ఏ మూడు వర్తింపులను చేయవచ్చు?
5. ఐగుప్తులోని పది తెగుళ్ల కథను రివ్యూ చేయి. ఈ తెగుళ్లు ప్రకటన 16తో ఎలా సంబంధముంటుంది?
6. మొదటి పాత్ర పోయబడినప్పుడు ఏమి జరిగింది? ఆ పాత్ర పోయబడినప్పుడు బాధింపబడింది ఎవరు?
7. ఏడు పాత్రల అలంకారాన్ని అక్షరార్థంగా తీసికొనవచ్చా?
8. రెండవ, మూడవ పాత్రలు పోయబడినప్పుడు ఏమి జరిగింది?
9. (1) ప్రజలు తమమీదికి తామే తీర్పును తెచ్చుకుంటారు, (2) తరచుగా "నేరానికి శిక్ష తగినదైయుంటుంది" అనే సత్యాలను మూడవ పాత్ర ఎలా ఉదహరిస్తుంది?
10. నాల్గవ పాత్ర పోయబడినప్పుడు ఏమి సంభవించింది? దానికి స్పందన ఏమి? తమమీదికి తాము తెచ్చుకునే సమస్యలకు జనులు యింకను దేవుని నిందిస్తారా?
11. దేవుడు మన పాపాలను "జ్ఞాపకం చేసికోకుండ" ఉండడానికి మనం ఏమి చేయాలి?



దేవుని ఉగ్రతయను ఏడు బంగారు పాత్రలను దూతలు పోయుచున్నారు (16:1)



**మొదటి పాత్ర (16:2)**



రెండు, మూడు పాత్రలు (16:3, 4)



**నాల్గవ పాత్ర (16:8, 9)**